# <u>మయన్మార్ రాష్ట్రపతి భారత్ అధికార పర్యటన (ఆగష్టు 27-30, 2016)</u>

ఆగష్టు 24, 2016

రిపబ్లిక్ ఆఫ్ ద యూనియన్ ఆఫ్ మయన్మార్ రాష్ట్రపతి HE U హ్తిన్ క్యావ్ భారత్ లో ఆగష్టు 27-30 ల మధ్య అధికార పర్యటన చేయనున్నారు. ఈ పర్యటన భారత రాష్ట్రపతి HE శ్రీ ప్రణబ్ ముఖర్జి ఆహ్వానం మేరకు జరుగుతున్నది.

మార్చ్ 2016 లో మయన్మార్ లో నూతన ప్రభుత్వం పదవి చేపట్టిన తరువాత మయన్మార్ రాష్ట్రపతి చేస్తున్న మొదటి అధికార పర్యటన ఇది.

మయన్మార్ రాష్ట్రపతి తో పాటు వారి సతీమణి డా సు సు ల్విన్, అనేక కీలక మంత్రులు మరియు ఉన్నతాధికారులు వస్తున్నారు. తన భారత పర్యటనలో, మయన్మార్ రాష్ట్రపతి న్యూ ఢిల్లీ లో అధికార కార్యక్రమాలలో పాల్గొంటారు మరియు భారత్ లోని చారిత్రాత్మక మరియు సంస్కృతి ప్రధానమైన స్థలాలను సందర్శిస్తారు.

మయన్మార్ రాష్ట్రపతి పర్యటన రెండు దేశాల మధ్య పారంపరికంగా వున్న దగ్గరి బంధాలను మరింత ధృఢపరచి పెంచటంలో సహాయపడగలదు.

న్యూ ఢిల్లీ
ఆగష్టు 24, 2016